# సర్వోన్నత న్యాయస్థాన ప్రచురణలు



గుర్ నారాయణ్ దాస్ మరియు మరొకరు

vs

గుర్ తహల్ దాస్ మరియు ఇతరులు

(గౌరవనీయ న్యాయమూర్తి సయ్యద్ ఫజల్ అలీ మరియు గౌరవనీయ న్యాయమూర్తి వివియన్ బోస్)

హిందూ చట్టం – శూద్రుని చట్ట విరుద్ధమైన కుమారుడు – తండ్రి ప్రత్యేక ఆస్తి ని విభజించాలని డిమాండ్ చేసే హక్కు.

హిందూ చట్టం ప్రకారం , శూద్రునికి చట్ట విరుద్దమైన కుమారుడు తన తండ్రి జీవితకాలంలో విభజనను అమలు చేయలేనప్పటికీ, తండ్రి తన జ్ఞాతుల నుండి వేరుగా ఉండి , వేరుగా ఉన్న ఆస్తిని మరియు చట్ట బద్ధమైన కుమారులను విడిచిపెట్టినట్లైతే అతను తన తండ్రి మరణానతరం విభజనను అమలు పరచవచ్చు.

సివిల్ అప్పీల్ అధికార పరిధి: సివిల్ అప్పీల్ నెం. 104/1050.

దావా నంబరు 4/1941 లో గయలోని ఒకటో అదనపు సబార్డినేట్ జడ్జి 23-12-1943 తేదీన జారీ చేసిన తీర్పు మరియు డిక్రీనీ సవాలు చేస్తూ దాఖలు చేయబడిన మొదటి అప్పీలు నంబరు 68/1944 లో 9-4-1947 తేదీన పాట్నా హై కోర్టు (గౌరవనీయ న్యాయమూర్తులు మనోహర్ లాల్ అండ్ ముఖర్జీ) వెలువరించిన తీర్పు మరియు డిక్రీనీ సవాలు చేస్తూ ప్రస్తుత అప్పీలు దాఖలైంది.

అప్పీలుదారుల తరపున గుర్ బచన్ సింగ్ (మనోహర్ లాల్ సచ్ దేవ్ సహితంగా)

4వ ప్రతివాది ఆస్తి హక్కుదారు తరపున యస్.బి. జాతర్

1952, మే, 16 , తీర్పు రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి ఫజల్ అలీ – ట్రయల్ కోర్టు కొట్టివేసిన దావాను అప్పీలులో పాట్నా హై కోర్టు డిక్రీ చేయడంలో ఈ అప్పీలు దాఖలైంది. కేసు వాస్తవాలు క్లుప్తంగా ఈ కింది విధంగా ఉన్నాయి:-

రాంబిలాస్ దాస్ అనే వ్యక్తికి ఇద్దరు కుమారులు , బుద్ పర్కాష్ దాస్ మరియు నంద కిషోర్ దాస్, నంద కిషోర్ దాస్ కు అనేకమంది కుమారులు. వాది గుర్తల్ దాస్ అతని చట్టవిరుద్ధమైన

కుమారులలో ఒకరు. గుర్తల్ దాస్ ప్రస్తుత దావాను నలుగురిపైన దాఖలు చేశారు , అనగా , నందకిషోర్ దాస్ కుమారులైన గుర్నారాయణ్ దాస్ మరియు జై నారాయణ్ దాస్ , నందకిషోర్ దాస్ చట్ట విరుద్ధమైన కుమారుడుగా చెప్పబడే షిబ్లాల్ దాస్ ఇంకా నంద కిషోర్ దాస్ కుమారులలో ఒకరైన నానక్షరణ్ దాస్ భార్య మిజ్ రాంభోలీకుయర్. మరో వ్యక్తి నందకిషోర్ సోదరుడు బుద్ పర్కాష్ దాస్ కుమార్తె కొడుకు అయిన కులదీప్ దాస్ దావా దాఖలైన తర్వాత వ్యాజ్యంలో కలగజేసుకున్నాడు మరియు ఐదో ప్రతివాదిగా చేర్చబడ్డాడు. రెండో ప్రతివాది అయిన జై నారాయణ్ దాస్ మరణానంతరం అతని భార్య సూరత్ కుయర్ రికార్డులో చేరింది.

బుద్ పర్కాష్ దాస్ మరియు నంద్ కిషోర్ దాస్ హిందూ ఉమ్మడి కుటుంబంగా ఏర్పడ్డారని మరియు బుద్ పర్కాష్ దాస్ తన సోదరుడు నంద కిషోర్ తో ఉమ్మడి కుటుంబంలో ఎటువంటి మగసంతానం లేకుండా మరణించారని , ఫలితంగా ఉమ్మడి కుటుంబ ఆస్తి మొత్తం అతనికే సంప్రాప్తించిందని వాది కేసు. ఆ తరవాత , వాది మరియు ప్రతివాదుల మధ్యన ఆస్తుల నిర్వహణ మరియు అనుభవించడానికి సంబంధించి వివాదాలు తలెత్తాయి. దాంతో విభజన కోసం వాది ప్రస్తుత దావాను దాఖలు చేయడానికి బలవంతం చేయబడ్డాడు. పార్టీలు శూద్రులని మరియు ఫకీర్ల నానక్ శాయి వర్గానికి చెందినవారని మరియు అతను ఇంకా మూడో ప్రతివాది షిబ్లాల్ దాస్ ఒక ఉంపుడుకత్తె (భార్యకంటే తక్కువ హోదా కలిగి, వ్యభిచారిణి కానీ స్త్రీ అని అర్థం) ద్వారా నందా కిషోర్ దాస్ యొక్క దాసీపుత్రులని మరియు జై నారాయణ్ దాస్ మరియు గుర్నారాయణ దాస్ కూడా మరో ఉంపుడుకత్తెద్వారా నంద కిషోర్ యొక్క దాసీపుత్రులని వాది వెల్లడించారు.

దావాను ప్రధానంగా 1వ ప్రతివాది గుర్నారాయణ్ దాస్ మరియు మిజ్ సూరత్ కుయెర్ ఈ కింది ప్రతివాదం చేశారు:-

ప్రథమంగా , దావాకు విభజన దావాగా నిర్వహణ యోగ్యతలేదు , ఎందుకంటే వాది క్లెయిము చేసిన విభజన ఆస్తులను అతను ఎన్నడూ స్వాధీనంలో కలిగిలేడు ; రెండవది, ప్రతివాదుల కుటుంబం శూద్ర కుటుంబం కాదు ద్విజులు మరియు చట్టవిరుద్ధమైన కుమారుడు విభజన కోసం దావా వేయలేడు; మూడవది, ప్రతివాదులు వాది మరియు షిబ్లాల్ దాస్ తో హిందూ ఉమ్మడి కుటుంబంగా ఏర్పడలేదు; నాల్గవది మిజ్ , రంభోల్ కూయర్ నానక్షరణ్ దాస్ యొక్క వితంతువుకాదు ; మరియు అయిదవది వాది మరియు షిబ్లాల్ దాస్ నంద కిషోర్ దాస్ కుమారులు కాదు. మిజ్ రాంభోలీకుయెర్ కేసు ఏమంటే, పార్టీలు శూద్రులు కాదు ద్విజులు మరియు 5వ ప్రతివాది , కులదీప్ రోస్ అదే విధంగా అభ్యర్థించారు మరియు నంద్ కిషోర్ దాస్ నుండి బుద్ పర్కాష్ దాస్ వేరు అని వెల్లడించాడు ,

అయినప్పటికీ వాళ్ళు ఆస్తులను హద్దులు నిర్ధారిస్తూ విభజించలేదు , వాళ్ళు ఫలసాయాన్ని వేర్వేరుగా విభజించేవారు, మరియు అతను బుద్ పర్కాష్ దాస్ కుమార్తె కొడుకుగా ఆస్తులలో తనదైన వాటాను కలిగివున్నాడు మరియు వాటిని విభజనాంశంగా చేయలేదు. షిబ్తాల్ దాస్ వాది వాదనను సమర్ధించాడు.

ట్రయల్ కోర్టు , ఇతర విషయాలతోపాటు (1) ఆస్తులు ఏవీ వాది ఉమ్మడి స్వాధీనంలో లేని మూలాన విభజన దావా నిర్వహణీయం కాదు , (2) పార్టీలు శూద్రులు , (3) బుద్ పర్కాష్ దాస్ మరియు నంద కిషోర్ దాస్ ఉమ్మడిగా ఉన్నారు తప్ప వేరుగా లేరు , (4) వాదికి దావా కారణమన్నది లేదు మరియు (5) షిబ్తాల్ దాస్ తాను నందకిషోర్ కుమారుడని నిరూపించలేదని నిర్ధారిస్తూ ట్రయల్ కోర్టు దావాను కొట్టివేసింది. ట్రయల్ కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా, వాది పాట్నా హైకోర్టులో అప్పీలు దాఖలు చేశాడు మరియు బుద్ ప్రకాష్ తన సోదరుడు నందకిషోర్ తో కలిసి ఉన్నారన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కులదీప్ దాస్ ఆక్షేపణ పత్రం (క్రాస్ అబ్జెక్షన్) దాఖలు చేశారు. హై కోర్టు ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని రద్దు చేసింది మరియు (1) పార్టీలు ద్విజులు కాదని , శూద్రులని, (2) బుద్ పర్కాష్ తన సోదరుడు నంద కిషోర్ నుండి విడివడిన స్థితిలో మరణించాడని మరియు (3) టైటిల్ డిక్లరేషన్ కు దావా అవసరం లేదని పేర్కొంది. వారికి తగిన ఉపశమనం మంజూరు చేయడానికి అతను కోర్టు రుసుము చెల్లించడంలో విఫలమయ్యాడన్న కారణం అవరోధం కాబోదు. హై కోర్టు మరియు ట్రయల్ కోర్టు రెండూ కూడా 1వ మరియు 2వ ప్రతివాదులు గుర్నారాయణ దాస్ మరియు జైనారాయణ్ దాస్ లు నంద కిషోర్ దాస్ యొక్క చట్టబద్ధమైన కుమారులని నిర్ధారించాయి. పై నిర్ణయాల దృష్ట్యా , షిబ్తాల్ దాస్ మినహా వాది మరియు ప్రతివాదులకు ఆస్తులను వేర్వేరుగా కేటాయించాలని ఆదేశిస్తూ హై కోర్టు ప్రారంభ (ప్రిలిమినరీ) డిక్రీనీ ఆమోదించింది.

1వ అప్పీలుదారు తరపున వాదనలు వినిపిస్తూ , పార్టీలు శూద్రులని కింది కోర్టులు నిర్ధారించడం సరైనది కాదని, దానిని పక్కన పెట్టాలన్నారు. ట్రయల్ కోర్టు మరియు మొదటి అప్పీల్లేట్ కోర్టు వెలువరించిన ఒకే విధమైన తీర్పునకు భంగం కలిగించకుండా బాగా స్థిరపడిన పద్ధతినుండీ వైదొలగడానికి సరియైన కారణం మాకు కనిపించకపోవడంతో ఎంతైనా కానీ ఈ వాదన విఫలమే. ప్రస్తుత కేసులో , పార్టీలు శూద్రులని నిర్ధారించడం చాలావరకు మౌఖిక సాక్ష్యంపై ఆధారపడింది మరియు హై కోర్టులోని న్యాయమూర్తులు అ విధమైన నిర్ధారణకు రావడానికి ఒక వ్యక్తి పునరుద్ధరించబడిన సమాజానికి చెందినవాడా లేక శూద్ర సమాజానికి చెందినవాడా అనే ప్రశ్నను నిశ్చయించడానికి ప్రామాణికమైన వివిధ తీర్పులలో నిర్ధారించబడిన శోధనలను ఉపేక్షించలేదు.

బుధ్ పర్కాష్ దాస్ మరియు నంద కిషోర్ దాస్ ఉమ్మడిగా ఉన్నారా లేక వేరుగా ఉన్నారా అనేది మాముందు తీవ్రంగా చర్చించబడిన తదుపరి ప్రశ్న. ఈ ప్రశ్నపై హై కోర్టు మరియు దిగువ కోర్టు రెండూ పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలను వ్యక్తం చేశాయి , అయితే నందకిషోర్ నుండి విడివడిన స్థితిలో బుధ్ పర్కాష్ దాస్ మరణించినట్లుగా మొత్తం సాక్ష్యాధారాలను పరిశీలించిన తర్వాత నిర్ధారణకు వచ్చిన హై కోర్టు న్యాయమూర్తులతో మేము ఏకీభవిస్తున్నాము. సాక్ష్యాన్ని సంక్షిప్తీకరించి వెలువరించిన తీర్పులోని సారాంశాన్ని ఈ దిగువన ఉదహరించడం అవసరం:-

"రికార్డులోని మౌఖిక సాక్ష్యం గమనించినట్లయితే , బుధ్ పర్కాష్ ఒక ప్రత్యేక గృహంలో ఉంటూ ఫలసాయం పొందేవాడని స్పష్టంగా తెలుస్తుంది. ఈ ప్రతివాది (5వ ప్రతివాది, కులదీప్ దాస్) 1936 (రిజిస్టర్ నంబరు 283) నాటి ఎగ్జిబిట్ బి (2) చౌకీదారీ (కావలివాడి) రసీదును కూడా దాఖలు చేశారు, బహుశా ఇది బుధ్ పర్కాష్ చౌకీదారీ పన్నును విడిగా చెల్లిస్తున్నట్లు సూచించడానికి కావచ్చు, 5వ ప్రతివాది కూడా కొన్ని పత్రాలు దాఖలు చేశారు. ఎ-1 , ఎ-5 , ఎ-4 , ఎ-6 , ఎ-10 మరియు ఎ-12 గా గుర్తులు వేయబడినవాటిద్వారా ఈ ప్రతివాది ప్రతివాదుల కుటుంబానికి సంబధించినవాడని మాత్రమే కాకుండా , ఎప్పటికప్పుడు అతనికి ధాన్యం మరియు దబ్బు అందించినట్లు కూడా తెలుపుతున్నాయి. బుధ్ పర్కాష్ మరియు నందకిషోర్ మధ్య విభజన జరిగినట్లు లేదా 5 వ ప్రతివాది బుధ్ పర్కాష్ వారసుడిగా ఏదైనా ఆస్తిని స్వాధీనం చేసుకున్నట్లుగా ఈ పత్రాలలో ఎక్కడా స్పష్టంగా లేదు. అయితే అతనికి మద్దతుగా కొంత మౌఖిక సాక్ష్యం ఉంది. కానీ , నందకిషోర్ నుండి బుధ్ పర్కాష్ విడిపోయినట్లు రుజువైనట్లుగా నేను భావించడంలేదు. ఖతియన్ (భూమికి సంబంధించిన ప్రాధమిక రికార్డు హక్కు) (ఎగ్జిబిట్ లు జి 1 మరియు జి 2) లో బుధ్ పర్కాష్ మరియు నంద్ కిషోర్ ల యొక్క నిర్వచించబడిన వాటా ఉన్నందున , బెహఫ్ రిపోర్ట్ (వాల్యూమ్ 4 (1937-38) ప్రీవీ కౌన్సిల్ పేజీ 302 వద్ద) లో నివేధించబడిన తీర్పులో పరిగణించబడిన వాస్తవాలు ప్రతివాది కేసుకు బలం చేకూరుస్తాయని 5వ ప్రతివాది తరపు న్యాయవాది అభ్యరించారు. ఈ విషయానికి సంబంధించి వాది వాదనతో ఏకీభవించడానికి నేను సిద్ధంగా లేను. ఎందుకంటే, బుధ్ పర్కాష్ లేదా అతని తర్వాత అయినా కులదీప్ దాస్ ఏదైనా ఆస్తికి సంబంధించిన ఫలసాయాన్ని స్వాధీనపరచుకున్నట్లుగాగాని లేదా బుధ్ పర్కాష్ విడిపోవాలన్న అభిప్రాయాన్ని సూచించాడని చెప్పడానికి ఏ ఒక్క పత్రం కూడా లేనందున న్యాయవాదితో ఏకీభవించడానికి నేను సిద్ధంగా లేను. బుధ్ పర్కాష్ గనక వేరుపడివుంటే , కనీసం ఆయన మరణానంతరం అయినా వివాదాస్పద ఆస్తులకు సంబంధించి 5వ ప్రతివాది ఓ ఖాతా పుస్తకాన్ని నిర్వహించేవాడని నేను

భావిస్తున్నాను, ముఖ్యంగా సుదూర ప్రాంతంలో ఉంటున్న కారణంగా , అతను తనతోటి భాగస్థుల నుండి ఆస్తి లేదా డిమాండ్ ఖాతాలను చూసుకోవడంలో ఎన్నడూ శ్రద్ధ చూపినట్లు కనిపించడంలేదు.''

సాక్ష్యంలోని ఈ సారాంశం మొదటగా , ఆ ఇరువురు సోదరులు వేర్వేరు ఇళ్ళలో నివశించారని, రెండవది , వాళ్ళు చౌకీదారి పన్నులు విడివిడిగానే చెల్లించారని , ఇకపోతే మూడవది , బుద్ పర్కాష్ ఎప్పటికప్పుడు నందకిషోర్ వద్దనుండి ధాన్యం ఇంకా డబ్బు పొందేవాడని సూచిస్తుంది. ఖతియాన్ లు , ఎగ్జిబిట్ జి1 మరియు జి2 , ఇద్దరు సోదరులు నిర్వచించిన వాటాలను నమోదు చేస్తాయని, కానీ ముద్రిత రికార్డు మాత్రం ఎగ్జిబిట్లు జి1 మరియు జి 2 లను కేవలం అద్దె రసీదులుగా సూచిస్తోంది, అయితే ఖతీయాన్ ముద్రించబడనందున , మేము అసలు రికార్డు తెప్పించి చూడగా , ఖతీయాన్ లో నమోదు కాపాడిన ఎఫ్ 1 మరియు ఎఫ్ 2 పద్దులు ట్రయల్ కోర్టు తీర్పులో సరిగానే నమోదు చేయబడ్డాయని గమనించాము. ఇతర పక్షాలు సమర్పించిన సాక్ష్యాల కన్నా 5వ ప్రతివాది తరపున సమర్పించబడిన మౌఖిక సాక్ష్యానికే మేము నిశ్చయించిన నిర్ధారణలు గొప్ప ప్రాముఖ్యతగా నిలుస్తాయని మాకు అనిపిస్తోంది, మరియు ఆ కారణంగా హై కోర్టు తీర్పు సమర్థించదగినదిగా మేము భావిస్తున్నాము. హై కోర్టు మరియు దిగువ కోర్టులు నిజమైనవిగా గుర్తించబడిన ఎగ్జిబిట్ –ఎ సిరీస్ లోని అనేక లేఖలు మమ్మల్ని బాగా ఆకట్టుకున్నాయి. ఆ లేఖల వాస్తవికతో మా ముందు ఆక్షేపించబడ్డాయి, అయితే ట్రయల్ జడ్జి మరియు హైకోర్టు వెలువరించిన నిర్ణయాలను వ్యతిరేకించడానికి మాకు సరియైన కారణం కనిపించలేదు. నందకిషోర్ దాస్ 12 జూన్ , 1934 న కులదీప్ కు రాసిన ఒక లేఖ ఎగ్జిబిట్ ఏ–10 లో తను 25 మణుగుల బియ్యం , 7 మణుగుల ఖేసరి ఇంకా డెభై ఐదు రూపాయలను పంపిస్తున్నదని రాస్తూ , ''రాసిన ఖాతాలన్నీ నా వద్ద ఉన్నాయి , మీరు ఇక్కడికి వచ్చినపుడు వివరిస్తాను మరియు మీరు వచ్చినపుడు మీ వాటాకు సంబంధించిన సముచిత ఖాతాను చూపవచ్చు'' అని కూడా చేర్చాడు. నందకిషోర్ దాస్ 15 అక్టోబరు , 1936 న కులదీప్ కు రాసిన మరోలేఖ ఎగ్జిబిట్ ఎ–12 లో నందకిషోర్ దాస్ , ''మీ వాటాకు సంబంధించిన ఖాతాను సర్దుబాటు చేయాల్సిందిగా మీకు అనేక లేఖలు రాశాను , కానీ ఇప్పటివరకు అలా చేయలేదు. మీరు ఇక్కడికి వచ్చి మీ వాటాకు సంబంధించిన ఖాతాను పరిశీలించాల్సిందిగా రాశాను. నా దగ్గర ప్రస్తుతం డబ్బు లేదు. మీకు సమయం ఉంటే , ఒక రోజు వచ్చి ఖాతాను సర్దుబాటు చేసి మీకు వచ్చేది ఏమైనా ఉంటే తీసుకోవలసింది'' అని పేర్కొన్నాడు. ఈ పదానికి చట్టపరమైన అర్థంలో పార్టీలు ఉమ్మడిగా ఉన్నారన్నది నిజమైతే, ఖాతాలను పరిశీలించి వాటిని సర్దుబాటు చేసే ప్రశ్న తలెత్తదని , ఫలసాయంలో కులదీప్ వాటా లేదా సేకరించిన డబ్బు గురించి ప్రస్తావించే అవకాశం ఉండదని మాకనిపిస్తుంది. సరైన నిర్ధారణకు రావలసిన అంశాలు ఏమిటంటే , 5వ ప్రతివాది తరపు సాక్షులు వెల్లడించినట్లుగా ,

సరిహద్దుల ప్రకారం విభజన జరగనప్పటికీ , ఇద్దరు సోదరులు స్థాయిని బట్టి విభజించబడ్డారు మరియు వారివారి వాటాలకనుగుణంగా ఫలసాయాన్ని అనుభవించారు. 5వ ప్రతివాది తరపున అనేకమంది సాక్షులను విచారించారు. ఆ ఇద్దరు సోదరులు వేరువేరు ఇళ్ళలో నివసిస్తున్నారని , విడివిడిగా ఉన్నారని మరియు వరిమాధ్య ఫలసాయం వేర్వేరుగా విభజించబడిందని వ్యక్తిగతంగా వారికి తెలిసినది పేర్కొన్నారు. ఇద్దరు సోదరుల వేర్పాటుకు సంబంధించిన హైకోర్టు నిర్ణయం సమర్థించదగినదిగా మాకనిపిస్తోంది.

అప్పీలుదారుల తరపున అభ్యర్థించబడిన మూడవ వాదన పోషణకు సంబంధించి మాత్రమే వాదికి అర్హత ఉందా లేదా అనే ప్రశ్నకు సంబంధించినది. శూద్రుని చట్టవిరుద్ధమైన కుమారుని హక్కులు మితాక్షర గ్రంథంలోని 1వ అధ్యాయం 12 వ సెక్షన్ లో పరిశీలించబడ్డాయి. (ఇది యాజ్ఞ వల్క్య స్మృతి యొక్క శాసనం విజ్ఞానేశ్వరుడు 11వ శతాబ్దంలో వ్రాసిన గ్రంథం) ఇది "శూద్రుల ఎస్టేట్ విషయంలో స్త్రీ బానిసద్వారా కొడుకు హక్కులు" అనే శీర్షికలో ఉంది. వెల్లేయప్ప వర్సెస్ నటరాజన్ (ఎ.ఐ.ఆర్.1931 పీసీ 294) కేసులో ప్రివీ కౌన్సిల్ ఈ వ్యవహార ఖండికను పూర్తిగా పరిశీలించింది మరియు దానినుండి ఉత్పన్నమైన అభిప్రాయాలూ సంక్షిప్తంగా ఈ కింద వ్యక్తీకరించబడ్డాయి:-

"గౌరవనీయ న్యాయమూర్తుల అభిప్రాయం ప్రకారం నిరంతర ఉంపుడుగత్తెద్వారా శూద్రునియొక్క చట్ట విరుద్ధమైన కుమారునికి కుమారుని హోదా ఉందని మరియు అతను కుటుంబ సభ్యుడని; అతనికి ఇచ్చిన వారసత్వపు వాటా కేవలం పోషణకు బదులుగా కాదు , కొడుకుగా అతని స్థితిని గుర్తించినందుకు; తండ్రి ప్రత్యేక ఆస్తిని మరియు చట్టబద్ధమైన కొడుకును విడిచిపెట్టలేదు కానీ అతని దాయాదులతో ఉమ్మడిగా ఉన్నపుడు , చట్టవిరుద్ధమైన కొడుకు వారి ఆధీనంలో ఉన్న ఉమ్మడి కుటుంబ ఆస్తిని విభజించమని దబాయించి అడగడానికి అర్హత లేదు , కానీ కుటుంబ సభ్యునిగా ఆ ఆస్తిలో పోషణకు అర్హుడు."

మేము అంగీకరించే , ఈ చట్ట ప్రకటన , బాగా స్థిరపడిన మూడు ఇతర సూత్రాలతోపాటు అదనంగా చేర్చవచ్చు. మొదటిది , చట్టవిరుద్ధమైన కొడుకు తన తండ్రి ఆస్తిపై జన్మతః ఎటువంటి ప్రయోజనం పొందదు మరియు అతను తన తండ్రి జీవిత కాలంలో విభజనను దబాయించి అడగలేదు; రెండవది, అతని తండ్రి మరణానంతరం , చట్టబద్ధమైన కొడుకు(ల) తో పాటుగా తండ్రికి చెందిన ప్రత్యేక ఎస్టేట్ కు చట్టబద్ధమైన కొడుకు జీవించే హక్కుతో ఒక తోటి వారసునిగా విజయం సాధిస్తాడు మరియు చట్టబద్ధమైన కొడుకు (ల) కు వ్యతిరేకంగా విభజనను అమలు చేయడానికి అర్హులు; మరియు మూడవది , చట్టబద్ధమైన మరియు చట్టవిరుద్ధమైన కొడుకు మధ్య విభజనపై ,

చట్టబద్ధమైన కొడుకు తీసుకునే దానిలో చట్టవిరుద్ధమైన కొడుకు అందులో సగం మాత్రమే తీసుకుంటాడు.

పైన వివరించిన రెండవ ప్రతిపాదన మితాక్షర గ్రంథంలోని ఈ కింది భాగాన్ని అనుసరించినట్లుగా మాకు అనిపిస్తోంది:-

"కానీ తండ్రి మరణానంతరం, వివాహిత భార్యకు కుమారులు వున్నట్లయితే, ఈ సోదరులు ఆడ బానిస కుమారుడు తన వంతుగా సగం వాటాను పుచ్చుకోవడానికి అనుమతించనీయండి"

కాబట్టి చట్టవిరుద్ధమైన కుమారుడు తన తండ్రి యొక్క చట్టబద్ధమైన కొడుకుతో తోటివారసుడు గనక అయినట్లయితే, చట్టబద్ధమైన కుమారునికి వ్యతిరేకంగా విభజనను డిమాండ్ చేయడానికి అతను అర్హుడన్న అంశాన్ని తప్పనిసరిగా అనుసరించాలి. తండ్రి జీవిత కాలంలో చట్ట విరుద్ధమైన కొడుకు విభజనను అమలు చేయలేకపోయినప్పటికీ మరియు తండ్రి ప్రత్యేక ఆస్తిని ఇంకా చట్టబద్ధమైన కొడుకును విడిచిపెట్టకుండా, అతని దాయాదులలో ఉమ్మడిగా ఉన్నచోట విభజనను డిమాండ్ చేసే అర్హత అతనికి లేనప్పటికీ తండ్రి తన దాయాదులనుండి వేరుగా ఉండి విడివిడి ఆస్తి మరియు చట్టబద్ధమైన కొడుకులను విడిచిపెట్టినట్లు ప్రస్తుతం ఉన్నటువంటి కేసులోలాగా అతను విభజనను అమలు చేయగలదనడంలో సందేహం లేదు.

అప్పీలుదారుల తరపున చివరిగా ప్రతిపాదించిన అంశం ఏమిటంటే, దావాకు సంబంధించిన ఆస్తులు వాది అధీనంలో లేనందున, అతను విభజనకోసం దావా ను కొనసాగించలేడు. ఈ వివాహం ప్రబలంగా ఉండదు. ఎందుకంటే వాది నిస్సందేహంగా ఆస్తిలో తోటి భాగస్తుడిగా ఉంటాడు మరియు మినహాయింపు ఇంకా బహిష్కరణను అభ్యర్ధించి రుజువు చేస్తే తప్ప, అది ఇక్కడి సంగతి కాకపోవడంతో విభజనకు అర్హులు.

ఫలితంగా, అప్పీలుదారుల తరపున అభ్యర్ధించబడిన అంశాలన్నీ విఫలమవుతాయి. అయితే, ఒక విషయంలో మాత్రం, హైకోర్టు ఆమోదించిన డిక్రీనీ సవరించాల్సి ఉంటుంది. దీనిని వివరించడానికి 5వ ప్రతివాది తన లిఖిత ప్రకటన (రిటెన్ స్టేట్ మెంట్) లోని 8వ మరియు 11వ పేరాలలో పేర్కొన్న కథనాలను ప్రస్తావించాల్సి ఉంటుంది.

"8. ఈ ప్రతివాది జాగీరు మరియు కాష్ఠ్ భూములలో (సాగుబడి నేల) అర్ధభాగం (మొయిటీ షేర్) వాటాను కలిగి వున్నాడు. మహంత్ బుద్ పర్కాష్ దాస్ అతనికి కేటాయించబడిన ఉత్తరంవైపు

ఇంట్లో విడిగా నివసిస్తున్నాడు మరియు దక్షిణపు భాగాన్ని రెండు హవేలీలుగా విభజించబడిన అతి చిన్న ఇల్లు నంద కిషోర్ దాస్ తఖ్తాకు కేటాయించారు.

11. జాగీర్ మరియు కాష్ట్ భూములకు సంబంధించి సి మరియు డి కంటే షెడ్యూలులో ఇవ్వబడిన ఆస్తులపై ఎనిమిది అణాల వడ్డీకి సంబంధించి ఈ ప్రతివాడికి ఎలాంటి సంబంధం లేదు , ఇది నంద కిషోర్ దాస్ కు న్యాయబద్ధంగా చెందినది మరియు ఆ షెడ్యూల్ లో పేర్కొనబడిన ఆస్తులతో ఎటువంటి సంబంధం లేదు."

11వ పేరా అస్పష్టంగా ఉంది. కానీ సి మరియు డి షెడ్యూల్ లలో కాకుండా ఇతర షెడ్యూల్ లలో పేర్కొనబడిన ఆస్తులపై రెండో వ్యక్తికి ఎటువంటి ఆసక్తి లేదని పేరాల ఉద్దేశంగా 5 వ ప్రతివాది తరపు న్యాయవాది మా ముందు అంగీకరించారు. 8 మరియు 11 పేరాల భావం ఆ విధంగా వుండడంతో, 5వ ప్రతివాది షెడ్యూల్ లు సి మరియు డి లో పేర్కొన్న ఆస్తులలోని వాటాకు మాత్రమే హక్కును కలిగి వుంటారని మరియు ఇతర షెడ్యూల్ లలో పేర్కొనబడిన ఆస్తులలో వాటా ఉండదని డిక్రీ పేర్కొనాలి. ఈ సవరణకు లోబడి , హై కోర్టు ఆమోదించిన డిక్రీ ధృవీకరించబడింది మరియు ఈ అప్పీలు కొట్టివేయబడింది. ఖర్చుల ఉత్తర్వులు లేవు.

అప్పీలు కొట్టివేయబడింది.

అప్పీలుదారుల తరపు ఏజెంట్: నౌనిత్ లాల్

4వ ప్రతివాదియొక్క చట్టపరమైన ప్రతినిధి తరపు ఏజెంట్: ఆర్.ఎస్.సచ్తే